ప్రజాశక్తి

శనివారం 16 డిసెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖలో మరో భూ పందేరం !

◆ బెంగళూరుకు చెందిన విద్యా సంస్థకు 11.25 ఎకరాలు

◆ మాజీ మంత్రి ముత్తంశెట్టి సతీమణికి 32 సెంట్లు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి' అన్న సామెతకు అద్దం పట్టేలా రాష్ట్రంలోని వైసిపి పభుత్వం ముందుకు సాగుతోంది. విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులువాడలో 7.60 ఎకరాలను విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు గత నెల 10న రాష్ట్ర ప్రభుత్వం భూ కేటాయింపులు చేసిన విషయంపై ప్రజల్లో చర్చ జరుగుతుండగనే మరో భూ పందేరానికి ఎపి కేబినెట్ శుక్రవారం సాయంత్రం తెరలేపింది. విశాఖను రాష్ట్ర పరిపాలనా కేంద్రంగా చేయడమే తమ ప్రభుత్వ విధానమంటూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించాక ఈ భూ పందేరాల పరంపర ఇలా కొనసాగుతోంది. పేదలకు సెంటు భూమి కేటాయించడానికి ఈ నాలుగేళ్లలో చేసిన కృషి కంటే ఇలా అధికారిక భూ కేటాయింపుల పర్వం ఎక్కువైంది. ఒక్క గజం ప్రభుత్వ భూమిని కూడా విశాఖలో కబ్జాకు గురికానివ్వమంటూ చెప్పిన అధికార పార్టీ పెద్దల మాటలు ఆచరణలో తేలిపోతున్నాయి. ఎక్కడ భూమిమీద కాలు మోపితే అది వివాదంగా మారి ప్రజానీకంలో చర్చ రేగుతోంది. ఇటీవలే ఆనందపురం మండలం తర్లువాడ కొండను చదును చేయించి సుమారు 50 ఎకరాల మేర రాష్ట్ర వైసిపి పెద్దకు ప్రభుత్వం అప్పగించే ఏర్పాట్లు చేసిందన్న ప్రచారం గురించీ తెలిసిందే.

ఎక్కడెక్కడ ఈ భూ కేటాయింపులు ?

రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం భేటీలో రెండు సంస్థలకు విశాఖపట్నంలో విలువైన భూములను కేటాయిస్తూ నిర్ణయించింది. మధురవాడ సర్వే నెంబరు 427/1లోగల మిగతా 2లో..

జివిఎంసి వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలకు మద్దతు ప్రకటిస్తున్న జగ్గునాయుడు

పట్టువిడవని అంగన్‌వాడీలు

నాలుగో రోజుకు సమ్మె - ఎక్కడికక్కడ నిరసనలు వార్త 8లో..

మిత్ర పార్టీల్లో సమన్వయ లేమి

◆ ప్రచారానికే ప్రాధాన్యత ◆ సమీకరణ చేయని టిడిపి, జనసేన

◆ వెలవెలబోయిన లోకేష్ యువగళం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, రాంబిల్లి, అచ్యుతాపురం విలేకరి

జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి చేపడుతున్న యువగళం పాదయాత్రలో టిడిపి, జనసేన మధ్య సమన్వయ లేమి కనబడుతోంది. పోటాపోటీగా ఫ్లెక్సీలు, కటౌట్లలో ప్రదర్శించిన బలప్రదర్శన జన సమీకరణపై చూపలేదు. దీంతో యువగళం పాదయాత్ర వెలవెలబోతోంది. పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేనకు రాబోయే ఎన్నికల్లో పోటీచేయకలిగే ఔత్సాహిక నాయకత్వం లేకపోవడంతో శక్తి మేరకు ఆ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత టిడిపి మిగతా 2లో..

జివిఎంసి స్థాయీ సంఘంలో పలు అంశాలు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జరిగింది. అజెండాలో 61 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 9 అంశాలు పొందుపరచగా అన్నీ ఆమోదం పొందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.297 లక్షల అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు, అదనపు సేవలకు, ఇతర కార్యక్రమాలకు సుమారు రూ.99 లక్షలు కేటాయింపులు చేశారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులతో పాటు జోనల్ కమిషనర్-3 విజయ లక్ష్మి, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, కార్యనిర్వాహక ఇంజినీర్లు మత్స్యరాజు, రమణమూర్తి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

▶ వార్త 2లో..

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గ్రూపు 1, 2 శిక్షణ తరగతులు

▶ వార్త 2లో..

సాబ్జీ మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

▶ వార్త 6లో..

విశాఖలో అరెస్టులను ప్రతిఘటిస్తున్న ఆశాలు

అనకాపల్లిలో కలెక్టరేట్ ముట్టడి

ఆశాల 36 గంటల మహాధర్నా శుక్రవారం మరింత ఉధృతమైంది. అనకాపల్లిలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. విశాఖలో పోలీసులు పైశాచికంగా వ్యవహరించి 600 మందిని అరెస్టు చేశారు. (వార్తలు 5లో..)

సర్కారుపై ఆశాల ఆగ్రహం

విశాఖలో 600 మంది అరెస్టు - అనకాపల్లిలో కలెక్టరేట్ ముట్టడి

కోలాహలంగా విశాఖ బాలోత్సవం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ బాలోత్సవం కోలాహలంగా సాగుతోంది. సెయింట్ ఆంథోనీ తెలుగు మీడియం స్కూల్‌లో జరుగుతున్న ఈ ఉత్సవం శుక్రవారానికి రెండో రోజుకు చేరుకుంది. తొలి రోజు గురువారం రెండు వేల మంది పాల్గొనగా, రెండో రోజు అంతకు మించి విచ్చేశారు. జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. లఘు నాటికలు, ఏకపాత్రాభినయాలు, వాయిద్య గానం, స్టాండ్ అప్ కామిడీ విభాగాల్లో విద్యార్థుల ప్రదర్శనలకు చప్పట్ల వర్షం కురిసింది. అకడమిక్ ఈవెంట్స్‌లో వార్త, కథ, కవిత రచన, వ్యాసరచన, డిబేట్, మెమొరీ టెస్ట్, కథ చెబుతాను అంశాలపై పోటీలు జరిగాయి. ఇవీ ఎంతగానో మిగతా 2లో..

వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

నృత్యంతో ఆకట్టుకున్న విద్యార్థినులు

మొదటి పేజీ తరువాయి..

విశాఖలో మరో భూ పందేరం !

11.25 ఎకరాల భూమిని విశాఖపట్నంలో బ్రాండ్ నేమ్ కలిగిన నేషనల్ పబ్లిక్ స్కూల్‌కు కేటాయించింది. బెంగళూరు నేపథ్యంతో కూడిన ఈ స్కూలుకు ఎకరాను రూ.31.46 లక్షలకు కట్టబెట్టింది. వాస్తవానికి ఇక్కడ ఎకరా రూ.2 కోట్లకుపైగా మార్కెట్ విలువ ఉంది. ఆ భూమిని ఇంత కారుచౌకగా ప్రభుత్వం కేటాయింపులు చేయడం విమర్శలకు గురౌతోంది.

మాజీ మంత్రి ముత్తంశెట్టి సతీమణికి కేటాయింపులు

భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీమణి ముత్తంశెట్టి జ్ఞానేశ్వరికి కేబినెట్‌లో 32 సెంట్ల భూమిని కేటాయించారు. ఇక్కడ కూడా ఎకరా రూ.2 కోట్లు మార్కెట్ విలువ ఉండగా ఎకరాను రూ.1.28 కోట్ల లెక్కచొప్పున అప్పగించనున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కాపులుప్పాడలో ఎకరా రూ.2 కోట్లు మార్కెట్ విలువ ఉందని ప్రభుత్వానికి తెలియజేసినట్లు సమాచారం. కాగా కేబినెట్ తక్కువ ధరకే జ్ఞానేశ్వరికి భూమిని కేటాయించింది.

బాలోత్సవానికి హాజరైన వందలాది మంది విద్యార్థులు

కోలాహలంగా విశాఖ బాలోత్సవం

ఆకట్టుకున్నాయి. పాటలు పాడే వారు పాటకు అనుగుణమైన కాస్ట్యూమ్స్, మేకప్‌తో రావడం విశేషం. పాఠశాల ప్రాంగణంలో ఉన్న మర్రిచెట్టు కింద విద్యార్థులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. పౌరాణిక వేషధారణల్లో పిల్లలు ముద్దొచ్చారు. విద్యార్థుల పద్యాలు వినసొంపుగా సాగాయి. గ్రూపు డ్యాన్సుల్లో పలువురు అదరగొట్టారు. ఈ ఫెస్టివల్‌కు విశాఖ జిల్లా అంతటి నుంచీ విశేష స్పందన లభిస్తున్నట్టు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు తెలిపారు.

మిత్ర పార్టీల్లో సమన్వయ లేమి

కార్యకర్తల సమీకరణ బాధ్యత మండల, గ్రామ స్థాయి నాయకత్వానికి అప్పగించారు. జనసేన ఆ నియోజకవర్గంలో బలహీనంగా ఉండడంతో అన్నీ తానై పాదయాత్ర పూర్తయ్యే వరకు అనిత బాధ్యత పడ్డారు. అంతర్గత కలహాలు, విబేధాలతో ఆశించిన స్థాయిలో పాదయాత్ర సాగకపోవడం, కార్యకర్తల సమీకరణ లోపం అక్కడా కన్పించింది. ఇదిలా ఉండగా యలమంచిలి నియోజకవర్గంలో పోటీ చేయడానికి టిడిపి నుంచి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, జనసేన నుంచి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుందరపు విజయ్ కుమార్ బలంగా ప్రయత్నిస్తున్నారు. తనకు టికెట్ వస్తుందంటే, తనకు వస్తుందని ప్రచారం చేసుకుంటూ ఎవరికి వారు ఒకింత ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పోటీలో మిత్ర పార్టీ నాయకుల మధ్య సమన్వయం కంటే వివిధ ప్రచార పద్ధతుల్లో బలం చూపించుకొనేందుకు పడ్డ తాపత్రయంలో కార్యకర్తల సమీకరణను విస్మరించారు. దీంతో యలమంచిలి నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర బలహీనంగా సాగుతోంది. ఇరు పార్టీల నాయకత్వం ఎవరికివారు తమ కార్యకర్తలను సమీకరించి తీసుకొస్తారని అనుకొని, ఎవరూ పెద్దగా కేంద్రీకరించకపోవడంతో పాదయాత్ర పలుచగా ఉంది.

జగన్ పాలనలో వ్యవసాయ సంక్షోభం : లోకేష్

జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో రాష్ట్రంలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వెంకటాపురంలో శుక్రవారం రైతులతో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులతోపాటు కౌలురైతులందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల తుపానుతో దెబ్బతిన్న పొగాకు పంటను లోకేష్ పరిశీలించారు. కౌలురైతు అప్పారావు మాట్లాడుతూ... రూ.20 వేలుకు కౌలుకు తీసుకుని వేసిన పొగాకు పంట నాశనమైందని తెలిపాడు. కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందడం లేదని తెలిపాడు.

ఎస్ఇజెడ్ కాలనీలో సదుపాయాలు కల్పించాలి

నిర్వాసితులకు చట్టప్రకారం వసతులు, పరిహారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని లోకేష్ అన్నారు. పూడి, చిప్పాడ గ్రామాలకు చెందిన ఎస్ఇజెడ్ నిర్వాసితులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎస్ఇజెడ్ నిర్వాసితులకు కేటాయించిన భూమిని అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చినపూడి, చిన తాళ్లదిబ్బ గ్రామాలకు పునరావాసం కల్పించే విషయం పరిశీలిస్తామన్నారు. కక్షపూరిత చర్యలతో టిడిపి సర్పంచులను వైసిపి ప్రభుత్వం వేధిస్తోందని లోకేష్ అన్నారు. వెదురువాడ గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రంపై ఆయన స్పందిస్తూ సర్వే నెంబరు 1లో ఎపిఐఐసి తీసుకున్న భూములకు పరిహారం అందిస్తామన్నారు. గ్రావెల్ అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుని నిందితులను శిక్షిస్తామన్నారు. ఇళ్లు లేని పేదలకు పారదర్శకంగా ఇళ్ల స్థలాలతో పాటు పక్కా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.9 వేల కోట్ల 14, 15 ఆర్థిక సంఘం నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించిందని విమర్శించారు. ఆయన వెంట మాజీ మంత్రి కోండ్రు మురళి, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వర రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, జనసేన నాయకులు బొద్దపు శ్రీను, కొటారి నరేష్, రామదాసు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి ఖాయం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎపిలో మరో నాలుగు మాసాల్లో జరుగనున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి 11 నియోజకవర్గాల సమన్వయకర్తలను మార్చిందని, 82 మంది సిటింగ్ అభ్యర్థులను మార్చాలని జగన్ నిర్ణయించుకున్నారని, ఇదంతా చూస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకున్నట్టు అర్థమవుతోందన్నారు. జగన్ సర్కారులో ప్రజాప్రతినిధులు డమ్మీలుగా మారారన్నారు. మహిళా హోం మంత్రి మాట ఎస్ఐ కూడా వినని పరిస్థితి వుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ లోపభూయిష్టంగా మారిందని తెలిపారు. విశాఖలోని రుషికొండను తవ్వేసి రూ.450 కోట్లతో ఆఫీసులు కట్టుకున్నారన్నారు. అందులో రూ.8 కోట్లు ఇస్తే గుండ్లకమ్మ రిజర్వాయర్ నిలిచేదన్నారు. రుషికొండలో నిర్మించిన రూ.450 కోట్ల పనుల్లో రూ.150 కోట్లు స్కాం జరిగిందన్నారు. అంగనవాడీ, ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కరువు, తుపాను బాధిత రైతులను ఆదుకోవడంలో సర్కారు విఫలమైందని విమర్శించారు. కెసిఆర్‌ని మించిన నియంత జగన్ అని అన్నారు. విశాఖను దోచుకోవడానికి మాత్రమే ఇక్కడ రాజధాని డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ

నిర్బంధంపై నిరసన

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు, ఆశాలు

విశాఖ కలెక్టరేట్ : ఆశాల అక్రమ అరెస్టులను, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను బలవంతంగా బద్దలు కొట్టడాన్ని నిరసిస్తూ గురువారం సాయంత్రం సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారు ఏడు గంటలకే పోలీసులు ధర్నా వద్దకు వచ్చి ఆశా కార్యకర్తలను అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఐదు రోజులుగా ఐక్యంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయడానికి సిద్ధపడకపోగా అంగన్‌వాడీ కేంద్రాలకు సచివాలయ సిబ్బందిని పంపించి తాళాలు పగలగొట్టించడం దారుణమన్నారు. ఎంతకాలం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు పి.మణి, బి.జగన్, ఎం.సుబ్బారావు, కృష్ణ, మేరి, పద్మ, తులసి, వెంకటలక్ష్మి, శోభారాణి, సీతారత్నం, పోలేశ్వరరావు, టి.నూకరాజు, యు.రాజు, అప్పలరాజు, ఎన్.ప్రకాశరావు, నాయుడు, పి.వెంకటరావు పాల్గొన్నారు.

తొలగించిన వారిని తిరిగి విధుల్లో చేర్చుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎల్ అండ్ టి అపెక్స్ లాస్టిక్స్‌లో తొలగించిన వారందరినీ తిరిగి విధుల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మహారాణిపేటలో ఉన్న సెంట్రల్ లేబర్ కార్యాలయం ఎదుట బాధితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రగడ ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ గేడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తనను అన్యాయంగా విధుల నుంచి తొలగించారన్నారు. మొత్తం నాలుగు వందల మందికి పైగా పనిచేస్తున్న తమకు వేతనాలు నిలిపివేయడంతో ధర్నా చేపట్టగా యాజమాన్యం ఇటీవల ఐదు నెలల జీతాలు చెల్లించిందన్నారు. ఈ నేపథ్యంలో తమను స్కిల్ వర్కర్‌గా గుర్తించాలని ఆందోళన చేపట్టడంతో తనతో పాటు పి.అప్పలరాజు, జి.మురళి అనే మరో ఇద్దరిని విధుల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించిందని తెలిపారు. తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు.

అల్లూరిలో గ్రూపు 1, 2 శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గ్రూపు 1, 2 శిక్షణ తరగతులు డాబాగార్డెన్స్‌లోని అల్లూరి స్టడీ సర్కిల్ ఆధ్వర్యాన అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయని నిర్వాహకులు డాక్టర్ జి.ప్రియాంక ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రిలిమ్స్ కోసం చరిత్ర, జాగ్రఫీ, భారతీయ సమాజం, కరెంట్ అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ చెప్పబడతాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 9188865785 95 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఇది అభ్యర్థులకు మంచి అవకాశమని, వినియోగించుకోవాలని కోరారు.

ఆప్కాస్ బ్రాంచి కార్యాలయం విశాఖలో పెట్టాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆప్కాస్ బ్రాంచ్ కార్యాలయాన్ని విశాఖపట్నంలో ఏర్పాటు చేసి, ఇఎస్ఐ, ఇపిఎఫ్ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు జోన్ - 4 జోనల్ కార్యాలయంలో ఆప్కాస్ డైరెక్టర్‌కు యూనియన్ తరపున ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, అధ్యక్షులు టి.నూకరాజు వినతిపత్రం అందజేశారు.

SHORT TENDER NOTICE

Sealed Tenders are invited from reputed Agencies for ISO 9001:2015 Standards Documentation & Certification of 24 Tahsildar Offices in newly established Anakapalli District. Detailed specifications and requirement for Administrative reforms, qualitative satisfaction in services as per citizen charter, work environment and amenities to the employees / public, ease of transport, etc during Office hours before 19.12.2023/ 03:00 PM.

B DAYANIDHI
District Revenue Officer, Anakapalli.
Cont. 98485 62292

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం.393/2023

బిట్వీన్:
దక్షిరాజు తిరుపతమ్మ ...వాది
వర్సెస్
మల్లపురాజు శ్రీనివాసరాజు వగైరాలు ...ప్రతివాదులు
టు
2వ ప్రతివాది:- పామరాజు అరుణ, భర్త సూర్యనారాయణరాజు, టి.డి.నెం.1192, ఏపగుంట ఎగ్జిబిషన్ గ్రౌండ్, చీమలపల్లి గ్రామం, పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా-530047.

పై నెంబరు దావాలోని వాది, మీపైన మరియు ఇతరులపైన పైదావాను పార్టీషన్ కొరకు మరియు ఐ.ఎ 848/2023 ను మీపైన ఇతరులపైన దావా ఆస్థిలో ఎటువంటి కట్టడాలు కట్టకుండా ఇంజక్షన్ ఆర్డర్ కొరకు దాఖలు చేయగా అందు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టుద్వారానూ పంపిననూ మీరు తీసుకొనని కారణంగా మీకు దావా నోటీసును మరియు ఐ.ఎ 848/2023 లో నోటీసును ఈ ప్రకటన ద్వారా ఇవ్వవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది. 10-01-2024వ తేదికి వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు పై కోర్టులో స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావాను, ఐ.ఎ 848/2023 లను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియచేయడమైనది.

వాయిదా:10-01-2024

పి.తరుణ్‌కుమార్,
ఎ.కాశీవిశ్వనాథరాజు,
వాది తరపు అడ్వకేట్స్, తెనాలి.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ, మాధవ నగర్, డో.నెం. 2-18-8 కాపురస్తురాలు **శ్రీ పిచ్చిక మల్లికార్జునరావు గారి భార్య శ్రీమతి బలిజెపల్లి మధు కాత్యాయని గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని గుంటూరు జిల్లా, నరసరావు పేట మండలం, నరసరావుపేట కాపురస్తురాలు శ్రీ మల్లెపూల మోహనరావు గారి భార్య శ్రీమతి మల్లెపూల దుర్గాకుమారి గారి వద్ద నుండి ది. 29-12-2018, దస్తావేజు నెం. 3705/2018 గల రిజిష్టరు క్రియ దస్తావేజు రీత్యా క్రియం పొంది సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచున్నారు. సదరు దస్తావేజును జిరాక్స్ తీయించు నిమిత్తం ది. 11-12-2023 తేదీన కాకినాడలో నా క్లయింటు ఇంటి వద్ద నుండి భానుగుడి జంక్షన్‌లో గల జిరాక్స్ షాపుకు మోటార్ సైకిల్‌పై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో దస్తావేజులు ఉన్న బ్యాగ్ పడిపోయినది. ఎంత వెతికిననూ దొరికియుండలేదు.

కావున పైన తెలిపిన దస్తావేజు నెం.3705/2018 ఎవరికైనా దొరికినచో నా క్లయింటుకు గానీ, ఈ దిగువ తెలిపిన అడ్రస్సులో గానీ తెచ్చి ఇచ్చినచో, వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

షెడ్యూల్: విశాఖపట్నం డివిజన్, పెదగంట్యాడ సబురి, గాజువాక మండలం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన చినగంట్యాడ గ్రామం తాలూక సర్వే నెం.50/2రులో చేరిన తోకాడ ఏరియాలో గల 207.16 చ॥గ॥లు లేక 173.21 చ॥మీ॥లలో 1/6వ వంతు అనిర్దిష్టపు మరియు అవిభాజ్యపు వాటా అయినటువంటి 34.52 చ॥గ॥లు లేక 28.86 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలం అందలి ఫస్టు ఫ్లోరు నందు ఉత్తర భాగమునకు గల 875 చ॥అ॥లు ప్లింత్ ఏరియాలో నిర్మించిన డో.నెం. 5-29-41/3, అసెస్‌మెంటు నెం. 1086353799, కరెంటు మీటర్ సర్వీసు నెం. 11139500టి2000932 ర్లుగా గల ఆర్.సి.సి. డాబా యింటితో సహితం ఆస్తికి హద్దులు: **తూర్పు:** కె. సత్యవతి గారి ఖాళీ స్థలం; **దక్షిణం:** రోడ్డు; **పడమర:** కె. సత్యనారాయణ గారి స్థలం; **ఉత్తరం:** నరసింగరావు గారి స్థలం.

అవసరాల నాగరాజు, B.Sc., B.L.,
వెంకట్ ఆర్.ఎన్., అడ్వకేట్స్
డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్,
ప్రతాప్‌నగర్, కాకినాడ-4.
కాకినాడ.
ది.15-12-2023 సెల్: 99128 41155

సందర్భమేదైనా ధైర్యాన్ని కోల్పోవద్దు

- విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస సదస్సులో చాగంటి

ప్రజాశక్తి -తగరపువలస :చదివేటప్పుడు, పరీక్షలు రాసేటప్పుడు సందర్భమేదైనా విద్యార్థులు ఒత్తిడికి గురై ధైర్యాన్ని కోల్పోకూడదని డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు సూచించారు. రేబాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, లయన్స్ క్లబ్ భీమిలి సెంటీనియల్, సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ ఆధ్వర్యాన స్థానిక కేథరిన్ విద్యాసంస్థ ప్రాంగణంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ, కష్టం వచ్చినప్పుడే మానసికంగా, ధడంగా నిలబడాలని నొక్కి చెప్పారు. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, టంగుటూరి ప్రకాశం పంతులు, భారత రత్న ఎంఎస్ సుబ్బలక్ష్మి, అమెరికా తొలి అధ్యక్షులు అబ్రహం లింకన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వంటి మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీస్కుకోవాలని సూచించారు. ఉన్నత స్థానానికి చేరుకుని కీర్తి సంపాదించిన వారంతా కష్టపడ్డవారేనన్నారు. క్రమశిక్షణ ద్వారా వ్యక్తిత్వ వికాసం అలవడుతుందన్నారు. కేథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలివర్ రాయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎంవి పార్వతీశం, 'సా' అధ్యక్షులు కె మల్లికార్జునరావు

13వ వార్డులో గడప గడపకూ..

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు నగర శివారు ప్రాంతమైన పైనాపిల్ కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్‌ఎం కాలనీల్లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తూర్పు సమన్వయకర్త, ఎంపి ఎంవివి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ విజయ చందర్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

ఆరిలోవ కాలనీలో కాలువను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - ఆరిలోవ : బీచ్ పరిసరాలలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. శుక్రవారం 9, 12 వార్డుల్లో కార్పొరేటర్లు కోరుకొండ స్వాతిదాస్, అక్కరమాని రోహిణిలతో కలిసి పర్యటించారు. జోడుగుళ్ళపాలెం సాగర తీరం పరిశీలించారు. జోడుగుళ్ళపాలెం బీచ్‌లో చేపల వేట సామగ్రిని భద్రపరిచేందుకు మత్స్యకారులకు షెడ్డు, రజకులకు దోబీఖానా నిర్మించాలనికమిషనర్‌కు కార్పొరేటర్ స్వాతి దాస్ విజ్ఞప్తి చేసారు. బీచ్‌కు మరో వైపు ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు. అనంతరం ఆరిలోవ టిఐసి పాయింట్ కనక దుర్గానగర్ నుంచి అంబేద్కర్ కాలనీ వరకు ఉన్న ప్రధాన కాలువను పరిశీలించారు. లక్ష్మీనగర్ నుంచి రాజీవ్ నగర్ మధ్య కాలువలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించాలని, మరమ్మత్తు పనులు చేపట్టాలని, ఆదేశించారు. ఆరిలోవ పోలీస్‌స్టేషన్ వెనుక సామాజిక భవనం నిర్మాణంలో జాప్యంపై ప్రశ్నించి, త్వరితగతిన పూర్తిచేయాలని జివియంసి అధికారి శ్యాంసన్ రాజును ఆదేశించారు. పర్యటనలో డిడి హెచ్‌ఎం.దామోదర రావు, ఇఇ శాంతిరాజు పాల్గొన్నారు.

ఘనంగా కళా సేవాపీఠం వార్షికోత్సవం

ప్రజాశక్తి- గోపాలపట్నం : స్థానిక గ్రంథాలయంలో గోపాలపట్నం కళా సేవా పీఠం ఎనిమిదో వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జివిఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర రావు మాట్లాడుతూ,పేద కళాకారులు, కళలను ప్రోత్సాహించడం, ప్రముఖ కళాకారులను సత్కరించడం, సినీకళాకారుల వర్థంతి,జయంతి సభలను నిర్వహించడ, బాలబాలికల కృత్య ప్రదర్శనలను ప్రోత్సాహించడం వంటి కారక్రమాలను కళాసేవాపీఠం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈసందర్భంగా బెహరా భాస్కరరావును కళా పీఠం సత్కరించింది.కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, జి అప్పలస్వామి నాయుడు, కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, అధ్యక్షులు గొరకల రామదాసు, ప్రధాన కార్యదర్శి జి సింహాచలం నాయుడు, చందు సుబ్బారావు, భాస్కర్ పాణిగ్రాహి బండారు శ్రీనివాసరావు, ఎన్ వి ఎన్ శ్రీనివాసరావు, వెంకట్, ధన్పాల్ గజేంద్ర, ఆళ్ల నారాయణరావు, కె.కనకరాజు, మిద్ది అప్పారావు, కోన వెంకట్రావు, లైబ్రేరియన్ నరసింహారావు, బల్ల రమణ,

బెహరా భాస్కరరావును సత్కరిస్తున్న కళాపీఠం సభ్యులు

ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 60వ వార్డు ఇందిరాకాలనీ, అశోక్ నగర్‌లో గౌరీ పరమేశ్వరుల ఉత్సవ అనుపోత్సవం శనివారం నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లు మల్కాపురం ఎస్ఐ దేవుడమ్మ, ఎఎస్ఐ ఎంఎం.నాయుడు శుక్రవారం పరిశీలించారు.

ఆలయ, ఉత్సవ కమిటీకి తగు సూచనలు చేశారు ఉత్సవ ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక ప్రాంతాలను. పరిశీలించారు. ఆలయ గౌరవాధ్యక్షులు, వైసిపి నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావు, దాడి నాగరాజు, ఆడారి కృష్ణ అప్పారావు, భీశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

వేపగుంటలో నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా పొట్టి శ్రీరాములు నిలిచారని డిఆర్‌ఓ బి.దయానిధి అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికికృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ డిడి కే.రాజేశ్వరి, ఏబిసిడబ్ల్యుఓ సంఘం అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ సహాయ సంక్షేమ అధికారులు జి.నాగేశ్వరరావు ఎం. నరసింహులు వి.గోపీనాథరావు పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభ భాయి పటేల్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఇంకా సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఎఎంఎల్ కళాశాలలో ఎన్‌సిసి ఆధ్వర్యాన, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జి.సూరిబాబు ఆధ్వర్యాన పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు.

కశింకోట : స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిపి కలగా లక్ష్మి, ఎంపీడీవో వివి రవికుమార్ పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస రావు పార్కు సెంటర్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సర్పంచ్ మంత్రి జయ రజిని పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:. మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నివాళ్లు అర్పించారు.. కార్యక్రమంలో నాతవరం ఎంపిపి సాగిన లక్షణామూర్తి, వైస్ ఎంపీపీ మైనం గోపి, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, సుర్ల శేఖర్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : మండలంలోని సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట ఎంపియుపి పాఠశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి హెచ్‌ఎం జి.సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై విద్యార్థులకు క్విజ్, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు

వేపగుంట : అమరజీవి పొట్టి శ్రీరాములుకు విశాఖ నగర డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ ఘణ నివాళులు అర్పించారు. ఈ మేరకు శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకుని ఆయన 52వ వార్డు శాంతీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటి చైర్మన్ అల్లా కృష్ణ, వెదుళ్ల శ్రీను పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జెడ్‌పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జెడ్‌పి సిఇఒ ఎం. పోలినాయుడు, పిఐయు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్, తెలుగు విభాగం, సమైక్య భారతి సంయుక్త నిర్వహణలో బాలల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలుగు విభాగ ఆచార్యులు డాక్టర్ బూసి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఆచార్య గోవాడ వీర్రాజు, సంగీత నృత్య విభాగాధిపతి ఆచార్య ఎ.అనురాధ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. పొట్టి శ్రీరాములు పోరాటాన్ని కొనియాడారు.

ఆనందపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపిడిఓ అడపా లవరాజు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పిన్నింటీ వెంకటరమణ, ప్రజాప్రతినిధులు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురంలో నివాళులర్పిస్తున్న ఎంపిడిఓ, సిబ్బంది

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -భీమునిపట్నం : అందిన సమాచారం మేరకు స్థానిక సిఐ డి రమేష్, ఎస్ఐలు జి హరీష్, తాతారావు, సిబ్బంది, సిటీ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు, కానిస్టేబుల్స్ మండలంలోని తాటితూరు కళ్లాల్లో శుక్ర వారం పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడి చేశారు. తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి, వారినుంచి రూ 91,400 నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న రాజు, పక్కనే బాణాల, కటుమూరి

ప్రజాశక్తి -సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డు రామచంద్రనగర్, మాదేటి గార్డెన్స్‌లో రూ.39లక్షలతో బిటి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్, జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, 45వార్డు అధ్యక్షుడు పైడి రమణ, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీశ్, డిఇఇ భరణి, ఎఇఇ రమణమ్మ, 44వ వార్డు నాయకులు హబీబ్, తాతరెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్, యం.గోపి, తిరుపతి, ముస్తఫా, బషీర్, ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విన్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతా సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్ ప్లాంట్ డబ్ల్యుఆర్‌ఎం కేంటీన్‌లో అన్‌స్కిల్డ్ కార్మికునిగా పనిచేస్తూ, విధుల్లో ఉండగానే గుండెపోటుతో మృతి చెందిన. వి అప్పలనాయుడు కుటుంబానికి. ఇఎస్ఐ ద్వారా ఆర్థికసాయం మంజూరైందని కాంట్రాక్టు కార్మికుల సంఘం, సిఐటియు అధ్యక్షుడు జి.శ్రీనివాస్ తెలిపారు. ఇఎస్ఐద్వారా నెలకు రూ.21వేలు చొప్పున,గడచిన పది నెలల ఏరియర్స్ కింద మంజూరైన రూ.2లక్షల చెక్కు, ఆర్డర్‌కాపీని మర్రిపాలెంలోని ఇఎస్ఐ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ రఘు శుక్రవారం కుటుంబసభ్యులకు అందజేశారన్నారు. పెన్షన్ మంజూరుకు కృషి చేసిన ఇఎస్ఐ బ్రాంచి మేనేజర్ రఘు, కాంట్రాక్టర్ రమేష్‌బాబులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి శ్రీనివాసరావు, ఆర్ టి రాజు, నారాయణరావు, గౌరునాయుడు పాల్గొన్నారు.

రైల్వేకు భూములు కేటాయింపుపై ఆందోళన

ప్రజాశక్తి - ఆరిలోవ : ముడసర్లోవ రిజర్వాయర్ వెనుక భాగంలో 60 ఎకరాలు ప్రభుత్వం స్థలాన్ని రైల్వే శాఖకు అప్పగించడంపై శ్రీకృష్ణాపురం గిజనులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం రైల్వే అధికారులు ఆ భూమిలో ట్రెంచ్‌ల నిర్మాణ పనులకు పూనుకోగా, గతంలో తమకు కేటాయించారని గిరిజనులు అడ్డుకున్నారు. దీంతో హక్కుపత్రాలు చూపించాలని అధికారులు సూచించారు.

పుట్టగొడుగుల పెంపక కేంద్రం సందర్శన

ప్రజాశక్తి -భీమునిపట్నం : క్షేత్రస్థాయి విజ్ఞాన పర్యటనలో స్థానిక ప్రభుత్వ ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పిఎం పాలెంలోని పుట్టగొడుగుల పెంపకం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల, బోటనీ అధ్యాపకులు ఎస్ శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు

భూహక్కు చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి,- విశాఖ లీగల్ : రాజ్యాంగవిరుద్ధమైన ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా కోర్టు ప్రధానద్వారం వద్ద ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఐఎఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలు గౌరవాధ్యక్షులు బివి రామాంజనేయరావు భూహక్కు చట్టం ప్రజాఆస్తుల హక్కుల పరిరక్షణకు విఘాతం కలిగేలా ఉందన్నారు. ఉపాధ్యక్షులు బగాది తులసిదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 53 న్యాయస్థానాలు భూవివాదాలను సత్వరమే పరిష్కరించలేని పరిస్థితుల్లో 26 జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్స్ న్యాయసమ్మతంగా వివాదాలన్నీ ఎల పరిష్కరిస్తుందని ప్రశ్నించారు. ఐలు ప్రధాన కార్యదర్శి నూకల వెంకటేశం మాట్లాడుతూ భూహక్కు చట్టాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని న్యాయవాదులంతా 20 రోజులుగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు విశాఖ జిల్లా అధ్యక్షులు అల్లు సురేష్, ఐఎఎల్ అధ్యక్షులు కెఎస్ సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జహారా, న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రెటరీ పైలా శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు ఎస్ వి సుమన్, ఐలు కోశాధికారి అప్పలరెడ్డి, పలువురు న్యాయవాదులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ రాస్తారోకో చేసి నినదించారు.

వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఫరూఖీ

ఐహెచ్.ఫరూఖీ

ప్రజాశక్తి- సీతమ్మధార : వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పాడేరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు ఐహెచ్ ఫరూఖీ నియమితులయ్యారు. తనను పార్టీ మైనార్టీ వైస్‌ప్రెసిడెంట్‌గా నియమించడంపై ఫరూఖీ హర్షం వ్యక్తంచేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, మైనార్టీల సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన సిఎం జగన్, వైసిపి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వై.వి.సుబ్బారెడ్డి, పార్టీ అనుబంధ సంఘాల ఇన్‌ఛార్జి విజయసాయిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్‌భాషాలకు ధన్యవాదాలు తెలిపారు.

వైవి సుబ్బారెడ్డిని కలిసిన మందారెడ్డి

వైవిని సత్కరిస్తున్న మందారెడ్డి

ప్రజాశక్తి - ఆరిలోవ : వైల్డ్ లైఫ్ వార్డెన్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్తి మందారెడ్డి శుక్రవారం వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సుబ్బా రెడ్డిని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

23న సింహాద్రి అప్పన్న ఉత్తర ద్వార దర్శనం

ప్రజాశక్తి-సింహాచలం: ఈనెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా సింహాద్రి అప్పన్న ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లను దేవస్థానం ఇఒ సింగాల శ్రీనివాస్‌మూర్తి, గోపాలపట్నం ఎసిపి ఎ.నరసింహమూర్తి, ఆర్‌టిసి, జివిఎంసి, వైద్యఆరోగ్యశాఖ, ఇతర శాఖల అధికారులు పరిశీలించారు క్యూలైన్ల ఏర్పాట్లు, భక్తులు అందించాల్సిన ఇతర సేవలపై సమీక్షించారు.

వైభవంగా పగలపత్ ఉత్సవాలు

పగలపత్తు ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు స్వామి తిరువీధి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇఒ సింగాల శ్రీనివాసమూర్తి దంపతులు పాల్గొని భక్తులకు స్వహస్తాలతో ప్రసాదాలను అందించారు.

నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్

ప్రజాశక్తి -భీమునిపట్నం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16 నుంచి పెన్‌డౌన్ ఆందోళన చేపట్టనున్నట్లుల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యాన స్థానిక మండలపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను అవుట్‌సోర్సింగ్‌లోకి మార్చుచేసి, డి.ఎ, హెచ్ఆర్ఎలతో కూడిన మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ వర్తింపు, ఉద్యోగ విరమణ వయస్సును 62ఏళ్లకు పెంపు వంటి న్యాయమైన

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. తమ డిమాండ్లపై తక్షణం స్పందించకుంటే ఈ నెల 16నుంచి పెన్‌డౌన్ ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు వంశీధర్, దయాళ్, త్రినాధ్ పాల్గొన్నారు

అదానీ గంగవరం పోర్టు కాలుష్య సమస్యను పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఐద్వా నేత రమాదేవి

ప్రజాశక్తి- గాజువాక: ఆదానీ గంగవరం పోర్టు కాలుష్యంతో ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రమాదేవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం స్వతంత్ర నగర్‌లో జరిగిన మహిళా సమావేశంలో మాట్లాడుతూ, రామచంద్రనగర్ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడుతూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నా జివిఎంసి, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వాహన కాలుష్యంతో పాటు స్థానికంగా రోడ్లు, డ్రైనేజీల సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఐద్వా నేతలు పద్మ, ఎం.శ్రీదేవి, లక్ష్మీ, కె.సంతోషం పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపుపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఇఇ పోలాకి శ్రీనివాస రావు, డిఇఇ రొంగలి రమేష్, భీమిలి, తగరపువలస ఎఇఇలు శేఖరయ్య, బి రవి, ప్రిన్సిపల్ సూర్య పసాద్ పాల్గొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇఇ శ్రీనివాసరావు

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

- సూర్య హెల్త్ హబ్ శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - విశాఖపట్నం : ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత నిస్తూ నాణ్యమైన ఫుడ్ మెటీరియల్‌ను సరసమైన ధరలకు అందిస్తున్నట్లు సూర్య హెల్త్ హబ్ యజమాని కె.శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో తమ తాత శశిభూషణరావు, ముత్తాతల నుంచి నాణ్యమైన ఫుడ్ మెటీరియల్‌ను తయారుచేసి, వినియోగదారులకు అందించారని, అదే ఒరవడిని తాను కొనసాగిస్తున్నా నన్నారు. 2013లో బి.హెచ్‌పివి జింక్ రోడ్‌లో హెల్త్ హబ్‌ను ప్రారంభించి, తర్వాత గాజువాక కణితిరోడ్డు, మాధవధారలోనూ, తాజాగా ఈనెల1న సిరిపురం జంక్షన్‌లో తమహెల్త్‌హబ్ బ్రాంచిలను ప్రారంభించా మన్నారు. చిరుధాన్యాలు,

బాదంపప్పు, జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, తేనె వంటి నాణ్యతమైన నేచురల్ ఫుడ్స్‌తోపాటు, ఆయుర్వేదిక్ వస్తువులు, మట్టి, ఇనుము, చెక్కతో చేసిన పాత్రలు, గానుగ నూనె, మోడ్రన్ ఆయుర్వేదిక్ న్యూట్రిషన్, హ్యాండ్ మేడ్ కారంపొడి, వివిధ రకాల టీ, కాఫీ పొడులు, ఆరోగ్యకరమైన స్నాక్స్ , డాబర్, గోదర్బార్, వంటి ప్రముఖ కంపెనీల ఉత్పత్తులు, క్యూ 1 బెల్లం రుచులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్ నూడిల్స్ ,హెర్బల్ జ్యూస్ వంటివి మార్కెట్ కంటే తక్కువ ధరలకు నాణ్యతతో కూడిన సరుకులు అందిస్తామన్నారు. 30కిపైగా ప్రముఖ సంస్థలకు చెందిన దాదాపు రెండు వేల ఉత్పత్తులు తమ హెల్త్‌హబ్‌లో లభిస్తాయని శ్రావణ్‌కుమార్ తెలిపారు. జనవరి ఒకటి నుంచి ఆఫర్లు పెట్టబోతున్నట్లు తెలిపారు.

వెన్నెముక సమస్యలకు అపోలోలో యుబిఇ ఎండోస్కోపిక్ సర్జరీ

మాట్లాడుతున్న అపోలో వైద్యనిపుణుల బృందం

17న ఉచిత అవగాహన శిబిరం

ప్రజాశక్తి - ఆరిలోవ : వెన్నెముక సమస్యలకు అత్యాధునిక యుబిఇ ఎండోస్కోపిక్ శస్త్రచికిత్స విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అపోలో వెన్నెముక శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ బృందం వెల్లడించింది. శుక్రవారం ఆరిలోవ హెల్త్‌సిటీ అపోలో ఆసుపత్రి సమావేశ మందిరంలో విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోనే మొట్టమొదటిసారిగా యుబిఇ ఎండోస్కోపిక్ వెన్నెముక శస్త్రచికిత్స విధానం ఇక నుంచి అపోలో ఆసుపత్రిలో ప్రారంభించడంపై హర్షం వెలిబుచ్చారు. ఈ విధానంలో వెన్నెముక శస్త్రచికిత్స ద్వారా వేగవంతమైన రికవరీ, ఎటువంటి మచ్చలు, కండరాలు నష్టం లేకపోవడం, అతి తక్కువ రక్తం నష్టం, కుట్లులేని పద్ధతి, తక్కువ నొప్పి, ఒక్క రోజులోనే డిశ్చార్జి వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రోగి సౌకర్యాన్ని మెరుగు పరచడమే కాకుండా, వెన్నెముక ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు యుబిఇ ఎండోస్కోపిక్ వెన్నెముక శస్త్రచికిత్సపై ఉచిత అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ ఐ.సతీష్‌రాజు, డాక్టర్ బాలకృష్ణ వెదుల్ల, అపోలో సిఇఒ జె. రామచంద్ర పాల్గొన్నారు.

కొప్పిసెట్టికి 'లీడర్‌షిప్ ఇన్ ఎక్సలెన్సీ' అవార్డు

ప్రజాశక్తి-సీతమ్మధార : డైరెక్ట్ సెల్లింగ్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి, దేశ, విదేశాల్లో అనేక పురస్కారాలు సాధించిన విశాఖలోని గాజువాకకు చెందిన కొప్పిసెట్టి మురళీకృష్ణకు మరో అవార్డు వరించింది.నవీ ముంబయిలో 'నెట్‌వర్క్ ఎక్స్‌ప్రెస్' సమర్పణలో నేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ఇన్ డైరెక్ట్ సెల్లింగ్ 2023' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో 'లీడర్‌షిప్ ఇన్ ఎక్సలెన్సీ 2023' అవార్డును మోడరేటర్, చాట్ విత్ ఫౌండర్ సురేందర్ వాట్స్‌నుంచి మురళీకృష్ణ పురస్కారాన్ని అందుకున్నారు. కెంగెన్ వాటర్ ప్యూరిఫైర్ బ్రాండ్‌ను డైరెక్ట్ సెల్లింగ్‌లో మురళి ప్రశంసలు పొందారు.

శివకు ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డు

దళాయి శివ

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని గంభీరం పంచాయతీకి చెందిన ఒఎన్‌జి ఫౌండేషన్ అధ్యక్షుడు దళాయి శివకు బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్ అవార్డు వరించింది. శివ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన అకాడమీ ఆఫ్ సాక్షార్త మిషన్ సంస్థ, 2023 సంవత్సరానికి ఉత్తమ సోషల్ వర్కర్ అవార్డుకు ఎంపిక చేసి, భువనేశ్వర్ జయదేవ్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అక్కడ మేయర్ సులోచనదాస్ నుంచి అవార్డు స్వీకరించారు. ప్రతిష్టాత్మక అవార్డు దక్కడంపై శివ ఆనందం వ్యక్తం చేస్తూ, సామాజిక సేవలో తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న వైవి.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -పద్మనాభం. మండలంలోని పాండ్రంగి గ్రామానికి గోస్తనీ నదిపై మంజూరైన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐఐటి చెన్నై ఆధునిక టెక్నాలజీతో రూ.16.50కోట్లతో గోస్తనీ నదిపై బ్రిడ్జిని 18 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తక్షణమే పనులు ప్రారంభిస్తారన్నారు. పంచాయతీరాజ్ ఇఇ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ గోస్తనీ నదిపై ఐదు పిల్లర్లు, ఆర్ స్లాబ్‌లో రెండు అప్రోచ్‌మెంట్లు, 7 అడుగుల దూరం 25 అడుగుల వెడల్పుతో బ్రిడ్జి పనులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు వైసిపి మండల అధ్యక్షులు కె. లక్ష్మణరావు. పాండ్రంగి సర్పంచ్ పల్లి రూన్ని, ఎంపిటిసిలు నారాయణమ్మ, సూరప్పడు, రాజేశ్వరి, తహశీల్దార్ కె.వేణుగోపాల్, ఎఒ ఎంవి.చలం పాల్గొన్నారు.

యువగళం సభను జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : లోకేష్ యువగళం పాదయాత్ర, దీనికి ముగింపుగా ఈనెల 20న పోలిపల్లిలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వస్తారన్నారు. టిడిపి నేత శ్రీభరత్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జివి రామకృష్ణ ప్రసాద్, రంగనాయకులు, జనసేన నేత అంగ దుర్గ ప్రశాంతి, టిడిపి కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్ పాల్గొన్నారు

విశాఖలో 600 మంది ఆశాలు అరెస్టు

పోలీసు నిరంకుశత్వంపై విమర్శలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

సమస్యల పరిష్కారానికి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 36 గంటల పాటు ఆశా వర్కర్లు చేపట్టిన ధర్నాను రెండో రోజైన శుక్రవారం పోలీసులు అక్రమ అరెస్టులు చేపట్టి భగ్నం చేశారు. ముందస్తు అనుమతిని తీసుకుని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఈ కార్యక్రమం చేపట్టినప్పటికీ పోలీసులు నిరంకుశంగా వ్యవహరించారు. గురువారం ఉదయం నుంచి చేపట్టిన ధర్నాకు వందలాది మంది ఆశా వర్కర్లు హాజరై రాత్రికి అక్కడే తీవ్రమైన చలిలో సైతం నిద్రించిన విషయం తెలిసిందే. వారంతా శుక్రవారం నాటి ధర్నాకు సిద్ధమవుతుండగా ఉదయం 7:30 గంటల నుంచి పోలీసులు పెద్ద ఎత్తున వాహనాలతో అక్కడికి రావడం మొదలెట్టారు. ధర్నా శిబిరంలో ఉన్న వారిని బలవంతంగా లాక్కొచ్చి అరెస్టులు సాగించారు. 11:30 గంటల వరకు అరెస్టుల పర్వం కొనసాగింది. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కార్యదర్శి బి.జగన్, ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ, ప్రధాన కార్యదర్శి బి.మేరి, కోశాధికారి వై.సీతారత్నం, కార్యదర్శులు లీలావతి, కుమారి, లక్ష్మి, దయానా, సుజాత, ఉపాధ్యక్షులు రమణమ్మ, సన్యాసి పైడమ్మ, సరస్వతి, కనకరత్నం సహా 600 మంది అరెస్టయిన వారిలో ఉన్నారు. వారందరిని పోలీస్ బ్యారెక్స్‌లో ఉన్న కల్యాణ మండపానికి తరలించారు. మధ్యాహ్నం సొంత పూచీ కత్తుపై విడిచిపెట్టారు. ఈ సందర్భంగా కుమార్, మణి మాట్లాడుతూ 36 గంటల పాటు ధర్నాకు అనుమతి ఇచ్చిన పోలీసులు గడువు ముగియకముందే అక్రమంగా అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

విశాఖలో ఆశా కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

ఆశాల అక్రమ అరెస్టులను సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఓ ప్రకటనలో ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఆశాలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు.

అనకాపల్లి కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి- అనకాపల్లి

ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు, పని ఒత్తిడి తగ్గించాలని తదితర డిమాండ్లతో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 36 గంటల ధర్నా చేపట్టిన ఆశాల 2వ రోజు శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో డిఎంహెచ్ఒ, డిఆర్ఒ ఆందోళనకారుల వద్దకు వచ్చి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు జిల్లాలో స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఎ.హేమంత్, రాష్ట్ర వ్యాప్త సమస్యలపై డిఆర్ఓ దయానిధికు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో స్థానికంగా ఆశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా నాయకత్వంతో, అధికారులతో ఈ నెల 25వ తారీకు లోపు చర్చలు జరిపి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని డిఎం అండ్ హెచ్ఒ హేమంత్ కుమార్ హామీ ఇచ్చారు. అలాగే ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని డిఆర్ఓ దయానిధి హామీని ఇచ్చారు.

ఆశాల ఆందోళనకు అనకాపల్లి జిల్లా అంగన్వాడి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.నాగ శేషు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ, సిఐటియు నాయకులు కే సోమనాయుడు, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శాంతి, ఈ పార్వతి, సూర్యకళ, వి సత్యవతి, బి. రామలక్ష్మి కె.వరలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో డిఆర్ఒ, డిఎంహెచ్ఒకు వినతి పత్రాలు ఇస్తున్న ఆశా కార్యకర్తలు

పోలీసు సిబ్బంది సమస్యలపై గ్రీవెన్స్

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వినతులు స్వీకరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 14 మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరై, వారి అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

రేపు మిస్టర్ ఆంధ్ర రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ది ఆంధ్రా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్రా రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు గవరపాలెం వి.వి.రమణ రైతు భారతి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి ఎస్ బాబ్జి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పోటీదారుల శరీర బరువు తీసుకోవడం జరుగుతుందని, ఈ బాడీ బిల్డింగ్ పోటీలు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 55, 60, 65, 70, 75, 80, 85 కిలోల విభాగం అలాగే 85 కిలోల పై బడిన కేటగిరీ వరకు(8 కేటగిరీ లలో) మెన్ ఫిజిక్ పోటీలు 165 సెంటీమీటర్ల ఎత్తు (హైట్) లోపు, 165 సెంటీమీటర్ల ఎత్తు (హైట్) పై బడిన (2 కేటగిరీలో) జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలలో ప్రతీ కేటగిరీలో 1 నుండి 5 బహుమతులు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, మెడల్ , సర్టిఫికేట్ అందజేస్తామని, ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ విన్నర్‌కి టైటిల్ రూ.25000 నగదు, ట్రోఫీ, ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ రన్నర్‌కి టైటిల్ రూ.10000 నగదు, ట్రోఫీ అందజేస్తామన్నారు

ఆకట్టుకున్న మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి గర్ల్స్ హైస్కూల్లో శుక్రవారం అనకాపల్లి మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మండలంలోని 11 జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి గొర్లి సూరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. వాటి పనితీరును విద్యార్థుల మాటల్లో విని అభినందించారు. అన్ని నమూనాలను పరిశీలించి విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే నరసింహారావు, ఈవో పి ఆర్ డి కె ధర్మారావు, ఎంఈఓ లు కోటేశ్వరరావు, చిట్టిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎంఇఒ జయలక్ష్మి సింహాచలం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో వ్యక్తిగత, బృందం, ఉపాధ్యాయ కేటగిరీల విభాగాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులు దాదాపు 25 విభాగాలలో తమ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, పద్మావతి, సుందర్ సింగ్, జగన్నాధరావు, శేషగిరిరావు, రాములు వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని నిర్వాహకులు తెలిపారు.

పరవాడ : మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం పరవాడ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. మండలంలోని 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు సైన్స్, గణిత విజ్ఞాన నమూనాలను ప్రదర్శించారు. వ్యక్తిగత కోటాలో వాడచీపురుపల్లి జడ్పీ హైస్కూల్‌కి, గ్రూపు విభాగంలో ధర్మారాయుడుపేట జడ్పీ హైస్కూల్‌కు, టీచర్ విభాగంలో పరవాడ జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌కు ప్రథమ బహుమతులు లభించాయి. కార్యక్రమంలో ఎంఇఒలు ఎం దివాకరరావు, జి సాయి శైలజ, పాఠశాలల హెచ్ఎంలు, సైన్స్ గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాడుగుల : స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 8వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నట్లు ఎంఈఓ లు బి.దేవుడమ్మ, ఎం.పాండురంగారావులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్, సర్పంచ్ ఎడ్ల కళావతిలు ప్రారంభించారు.మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన సైన్స్ విజ్ఞాన సంబంధిత ప్రయోగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ, మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడలో నమూనాలు పరిశీలిస్తున్న దృశ్యం

ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రూల్స్, బదిలీలు, పిఎఫ్ అకౌంటులు, డిప్యూటీ డీఈవో పోస్టులు, అర్బన్ ఎంఈఓ పోస్టుల భర్తీ, దీర్ఘకాలికంగా సస్పెన్స్ అకౌంటులో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల ఎరియర్ సొమ్ము విడుదల తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. శ్రీలక్ష్మి, మున్సిపల్ ఉపాధ్యాయులు సతీష్, రాజునాయుడు, భాషా, వేణు గోపాల్, రామ కృష్ణ, సత్యనారాయణ, అప్పారావు, కిశోర్, యుటిఎఫ్ నాయకులు చిట్టియ్య, శుభాషిని, మామిడి బాబూరావు, జివిఎస్ ప్రకాష్, మారిశెట్టి వెంకటఅప్పారావు, దేముడు నాయుడు,సలీం, సూర్యలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మిచంగ్ తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మాడుగుల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో శుక్రవారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించారు. పంట దెబ్బతిన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న వరి, చెరకు పంటలను చూసి చలించిపోయారు. దెబ్బతిన్న వరిపంటకు ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి నష్టపరిహారం తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

2 లక్షల టన్నుల చెరుకు క్రషింగ్

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో ఈఏడాది 2 లక్షల టన్నులు క్రషింగ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సుగర్స్ ఎండి వి సన్యాసినాయుడు తెలిపారు. ఈ సీజనకు సంబంధించి శుక్రవారం గ్యారేజీలో చెరుకును వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నాటికి పూర్తిస్థాయి క్రషింగ్ చేరుకుంటుందని తెలిపారు. సాంకేతికపరమైన అన్ని రకాల రిపేర్లు చేయించామని, ఫ్యాక్టరీ పరిధిలో ఉడుపు 4500 ఎకరాలు, కార్శీ తోటలో 9300 ఎకరాలు సాగులో ఉన్నట్లు తెలిపారు. ఈ లెక్కన 1,80,000 టన్నులు చెరకు రానున్నదని, తుమ్మపాల, తాండవ, కొప్పాక ఫ్యాక్టరీల పరిధిలో నుండి 25 వేల టన్నులు చెరకు తీసుకొస్తామని చెప్పారు. రైతులకు, కార్మికులకు చెల్లించవలసిన 12 కోట్ల 30 లక్షల రూపాయలు బకాయిలు సాధ్యమైనంత మేరకు క్రషింగ్ ముందే చెల్లిస్తామన్నారు. వచ్చే ఏడాది ఫ్యాక్టరీకి చెరుకు తగ్గుతుందన్న దాంతో చెరుకు సాగుపై వినూత్నంగా నూతన పద్ధతుల్లో రైతులను సాగు వైపు మళ్లించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ ఇంజనీర్ ఏ ఆర్థర్ స్ట్రాంగ్, సీసీ ప్రసాద్, అకౌంటెంట్ అప్పల నాయుడు, సిడిఒ కలిమి రాము, శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్షులు భాస్కర్ రావు, వేంపల్లి నాగేశ్వరరావు, తలారి సత్యనారాయణ, శ్రీనివాసరాజు, వర్మ, రవి పాల్గొన్నారు

గ్యారేజీలో చెరుకును లాంచనంగా వేస్తున్న ఎమ్‌డి

నారా లోకేష్‌ను కలిసిన శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం సోమవారం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి, సోమవారం మాజీ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురువారం రాత్రి పంచదార్ల యువ గళం కలశారు. కడింశెట్టి నరసింహారావు నైనం శెట్టి రమణారావు, పుల్లింగల రమేష్. జెర్రిపోతుల నూకు నాయుడు, నారిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక ప్రతిభ విద్యాలయంలో ఇంటర్ షిప్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.భూషణరావు ముఖ్య అతిథిగా మాట్లాడారు. జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ టోర్నమెంటులో ఉత్సాహంగా పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో విజేతలకు నగదు బహుమతులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా మండల పరిషత్ బడ్జెట్

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఈ సంవత్సరం మండల పరిషత్ బడ్జెట్ ఎంతో ఆశాజనకంగా ఉందని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బడ్జెట్ ఆమోదంపై మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది ముగింపు నిల్వ అధికంగా ఉందన్నారు. ఈ సంవత్సరం లాగే వచ్చే ఏడాది మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయవచ్చునని సభ్యులకు సూచించారు. అంతకుముందు ఎంపిడివో వివి ప్రసాద్ మాట్లాడుతూ 2023 - 24 సంవత్సరంలో 62 కోట్ల 23 లక్షల 42,000 రాబడి కాగా 59 కోట్ల 29 లక్షల ఐదువేల రూపాయలు ఖర్చు అయిందని చెప్పారు. మిగులు నిల్వ రెండు కోట్ల 94 లక్షల 37 వేల రూపాయలు ఉందని తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి అంచనా బడ్జెట్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రొంగలి సూర్యనారాయణ, కింతాడ, గొండుపాలెం కె.కోటపాడు తదితర గ్రామాల ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సిహెచ్ సుబ్బలక్ష్మికి, ఏఈ శంకర్రావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్లు సమస్యలు ఎంపిడివో వివరించారు. ప్రొహిబిషన్ డిక్లరేషన్ జీఎస్‌డబ్ల్యూఎస్ ద్వారానే చేసి ఎస్ఆర్‌లు ఓపెన్ చేయాలని, సచివాలయాల ఉద్యోగులు మాదిరిగానే 010 ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, గ్రామ వార్డు సచివాలయ జాబ్ చార్ట్ అనుసరించి ఎనర్జీ అసిస్టెంట్లును సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, సిఎల్, ఈఎల్ మెడికల్ సెలవులు అమలు చేయాలని, ఈపీఎఫ్ కాకుండా జీపీఎఫ్ అమలు చేయాలని, విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి సెక్షన్ ఎనర్జీ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఐదో విడతలో 346 మొబైల్ ఫోన్ల రికవరీ

ప్రజాశక్తి-అనకాపల్లి : బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి తిరిగి వారికి అందించడంలో ఎస్పీ కార్యాలయం విశేష కృషి చేస్తోంది. ఇందులో భాగంగా 5వ విడతలో రూ.68 లక్షల విలువైన 346 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఇప్పటివరకు మొత్తం సుమారు 2100 ఫిర్యాదులు నమోదు కాగా, 5 విడతల్లో 1238 మొబైల్ ఫోన్లను (సుమారు విలువ రూ.2కోట్లు 20 లక్షల రూపాయలు) బాధితులకు అందజేశారు. కాగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలు నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ CEIR https://www.ceir.gov.in లో మీ పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కషి చేస్తుందని చెప్పారు. మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100 కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా akpmobiletracker.in లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, పైడపు నాయుడు, అప్పలనాయుడు, ఐటి కోర్ ఎస్సై రఘు వర్మ పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి

ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు

అనకాపల్లిలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు షేక్ సాబ్జీ మృతి ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా శిబిరంలో సాబ్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. శ్రీలక్ష్మి, పలువురు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : సాబ్జీ మృతితో శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన గళమెత్తే గొంతు మూగబోయిందని, ఆయన మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు అని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్ అన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం చేపట్టిన సంతాప కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాడాన అప్పారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, నాయకులు ఎన్.ప్రభాకర్, రొంగలి ఉమా, కె.రాంబాబు, చుక్క సత్యం, ఉప్పాడ రాము, రియాజ్, జగన్, రిజ్వాన్, వంగ రామలక్ష్మి, జివిఎంసి ఉపాధ్యాయులు శోభ, శాంతి పాల్గొన్నారు.

గాజువాక : రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన ఉభయగోదావరి జిల్లాల పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అకాల మృతికి యుటిఎఫ్ గాజువాక మండలశాఖ సంతాపం వ్యక్తం చేసింది. సాబ్జీ మరణం ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పారావు, మండల గౌరవాధ్యక్షులు నిడదవోలు శ్రీనివాస్‌రాజు, అధ్యక్షులు ఎస్‌వి.శ్రీనివాస్, సహాధ్యక్షులు అబ్దుల్ హక్, ఎం.అనితకుమారి, కోశాధికారి చెల్లారావు, నాయకులు వై.రాంబాయి, సుగుణ, నిరుపమ, ఇందిర, నూకరాజు, రవికుమార్, జిల్లా కౌన్సిలర్స్ అబ్రహాంలింకన్, విజయకుమార్, సువర్ణలత, విజయకుమారి, అన్నపూర్ణేశ్వరి, శివ పాల్గొన్నారు.

నక్కపల్లి : ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు షేక్ సాబ్జీ మృతి చాలా బాధాకరమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. పిడిఎఫ్ తరపున శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని వినిపించారని కొనియాడారు. ఏపీలోనూ యుటిఎఫ్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని, రాష్ట్ర అధ్యక్షులుగా చాలా కాలం పని చేశారన్నారు.

గొలుగొండ : షేక్ సాబ్జీ మృతిపై గొలుగొండ మండల ఉపాధ్యాయులు ఎంఇఒ సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పి.గాయత్రి,కోడి రాజుబాబు, నర్సింహమూర్తి, బ్రహ్మాజీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో జోహార్లు అర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

సిపిఎం సంతాపం

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఒక ప్రకటన విడుదల చేశారు. సాబ్జీ మరణం ఉపాధ్యాయ, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని నష్టమని పేర్కొన్నారు. పిడిఎఫ్ తరపున శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగుల వాణిని వినిపించడంలో సాబ్జీ దిట్ట అని పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రస్తుత ఏపిలోనూ యుటిఎఫ్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక సంతాపం

ఎంవిపి.కాలనీ : షేక్ సాబ్జీ మృతి తీవ్ర విషాదకరమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ. అజ శర్మ పేర్కొన్నారు. సాబ్జీ మృతికి ఆయన ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సంతాపం

సబ్బవరం : పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ బాబ్జి అకాల మరణంపై మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల11న సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేక్ బాబ్జి పాల్గొని, తమకు మద్దతుగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ఎం. మహేష్ కుమార్, భూలక్ష్మి,రమణ, కళాభారతి, నాగమణి, లావణ్య, కె. ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎఐటియుసి సంతాపం

కశింకోట : పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపై ఏఐటీయూసీ తరుపున శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కోన. లక్ష్మణ, వాయిబోయిన శేఖర్, ఆదారి వెంకటరమణ, బంగారి రవి కుమార్, సంజీవ్ ఉన్నారు.

మునగపాక సహకార సంఘాల పనితీరు భేష్

ప్రజాశక్తి -మునగపాక రూరల్

రాష్ట్రంలోనే మునగపాక మండల సహకార సంఘాల పనితీరు ప్రశంసనీయమని రాష్ట్ర సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన స్థానిక ప్రాథమిక సహకార సంఘం శత సంవత్సర వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సహకార సంఘ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్‌రావు సంస్థ ఆర్థిక లావాదేవీల నివేదికను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సహకారం అంటే ఉపకారం అని ఉమ్మడి జిల్లాలలోని మునగపాక, నాగులపల్లి, చూచుకొండ, తిమ్మరాజుపేట సహకార సంఘాలు రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఎలమంచిలి శాసనసభ్యులు యు వి రమణ మూర్తిరాజు మాట్లాడుతూ సంఘ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు సంఘ అభివృద్ధికి ఎంతో కషి చేశారన్నారు. జిల్లా వైకాపాధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని సహకార సంఘాలు బలోపేతంగా నడుస్తున్నాయంటే రైతులలో నీతి, నిజాయితీ, నిబద్ధతలే ముఖ్య కారణమని చెప్పారు. అనకాపల్లి ఎంపీ బివి సత్యవతి మాట్లాడుతూ మునగపాక సహకార సంఘంలో తన తండ్రి ఒకప్పుడు సూపర్వైజర్‌గా పని చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చం నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు యు సుకుమార్ వర్మ, డిసిసిబి అధ్యక్షులు కోలా గురువులు, డీసీసీ సీఈఓ వర్మ, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావు, డైరెక్టర్లు గణేష్ చక్రం, ఎంపిటిసిలు సూరిశెట్టి రాము, బి గణేష్, సీఈవో ఆడారి వేణుగోపాలకష్ణ సహకార సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి గొర్లి సూరిబాబు

రాష్ట్రంలో సంక్షేమ పాలన

ప్రజాశక్తి -అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచామని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. అనకాపల్లి మండలంలోని తుమ్మపాల గ్రామ సచివాలయం 3 గుండాల జంక్షన్ దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, కాంట్రాగుల విష్ణుమూర్తి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద, జిల్లా కోఆప్షన్ సభ్యులు పేతకంశెట్టి శివ సత్యనారాయణ జోసెఫ్ పాల్గొని మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ ఎంపీపీ విల్లురి చంద్ర శేఖర్, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పిడి గాంధీ, ఎంపీటీసీలు పంచదార్ల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కసింకోట : మండలంలోని ఎన్జీ పాలెం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు ఆధ్వర్యాన కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్, ఈటీపిఆర్డి ఎన్ రమేష్, సర్పంచు కలగట్ల నూకరత్నం నాయుడు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై సిఐ బదిలీ

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.తాతారావు డిఎస్‌పిగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన విశాఖలోని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 1996 బ్యాచ్‌కి చెందిన తాతారావు విశాఖ రేంజ్ పరిధిలో పలు స్టేషన్లలో విధులు నిర్వహించారు.పదోన్నతిపై బదిలీ కావడంపై పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ : కలెక్టర్ రవి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో స్వచ్ఛమైన పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం భారత ఎన్నికల కమిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ అధికారులు అరవింద్ ఆనంద్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, లవకుశ్ యాదవ్ అండర్ సెక్రెటరీలు కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కమిషన్ అధికారులు ఈరోజు ఓటర్ల జాబితా 2024 ప్రత్యేక సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్-2024) జిల్లాలో జరిగిన తీరును పరిశీలించారన్నారు. ఓటర్ల చేర్పులు మార్పులు తొలగింపులు చేసేందుకు చేపట్టిన చర్యలు సంబంధిత దరఖాస్తులు పంపిణీ, పరిశీలించి తీసుకున్న చర్యలు గూర్చి చర్చించారన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా (హెల్తీ ఎలక్ట్రోరల్ రోల్) రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ కఠినమైన నియమ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ఓట్ల తొలగింపునకు ఖచ్చితమైన విచారణ చేయాలన్నారు. కమిషన్ ప్రతినిధులు తెలిపిన విధంగా జిల్లా యంత్రాంగం ప్రజలకు పార్టీలకు ఎప్పటికప్పుడు పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

నేటి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్‌డౌన్

ప్రజాశక్తి-సబ్బవరం : ఈ నెల16 నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్ డౌన్, 20 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉన్నట్టు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం స్థానిక ఎం ఈ ఓ -1, 2 లక్ష్మణరావు, బిఎస్ఎన్ మూర్తిలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తమకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కో-ఆర్డినేటర్ మహేష్, రమణ, ముత్యాల నాయుడు, భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా హాకీ పోటీలు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ అండర్ - 19 బాల బాలికల 67వ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ రెండవ రోజు శుక్రవారం హెూరాహెూరీగా జరిగాయి. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడేటి శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బాలురు విభాగంలో వైఎస్ఆర్ కడప - అనంతపురం జిల్లాల జట్లు పోటీ పడగా పెనాల్టీలో 2-1 గా కడప జట్టు విజయం సాధించింది. కృష్ణ జట్టుపై చిత్తూరు, ప్రకాశంపై నెల్లూరు, తూర్పు గోదావరిపై విశాఖపట్నం విజయం సాధించాయి. మొదటి సెమీ ఫైనల్లో విశాఖపట్నం - నెల్లూరు తలపడగా విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. ఫైనల్ కు విశాఖపట్నం- కడప జట్లు చేరాయి. బాలికల విభాగంలో ప్రకాశం - గుంటూరు జట్లు పోటీ పడగా ప్రకాశం విజయం సాధించింది. అనంతపురంపై విశాఖపట్నం జట్టు విజయం సాధించింది. కర్నూలు- ప్రకాశం జట్లు పోటీ పడగా డ్రాగా ముగిసాయి. ఫస్ట్ క్వార్టర్ ఫైనల్స్లో కడప- చిత్తూరు జట్లు పోటీ పడగా చిత్తూరు విజయం సాధించింది. సెకండ్ క్వార్టర్ ఫైనల్లో విజయనగరంపై విశాఖపట్నం విజయం సాధించింది. మూడవ క్వార్టర్ ఫైనల్లో కృష్ణపై ప్రకాశం, నాల్గవ క్వార్టర్ ఫైనల్లో కర్నూలుపై తూర్పుగోదావరి జట్లు విజయం సాధించాయి. ఫస్ట్ సెమీ ఫైనల్ లో చిత్తూరు - ప్రకాశం జట్లు పోటీ పడగా చిత్తూరు విజయం సాధించింది. సెకండ్ సెమీ ఫైనల్లో విశాఖపట్నం - గోదావరి జట్లు పోటీ పడగా విశాఖపట్నం విజయం సాధించింది. విశాఖపట్నం - చిత్తూరు జట్లు ఫైనల్ కు చేరాయి . ఈ కార్యక్రమంలో అనకాపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, అనకాపల్లి టౌన్ ప్రెసిడెంట్ దాసరి సంతోష్, నక్కపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు బైలపూడి రాంబాబు, గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, కోసూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గెలుపొందిన జట్టు

మాట్లాడుతున్న డిపిఎం కరుణానిధి

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కోటవురట్ల:డ్వాక్రా సంఘాల బలోపేతానికి వివోఏలు కృషి చేయాలని వెలుగు డిపిఎం కరుణానిధి అన్నారు. శుక్రవారం మండల సమైక్య భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ చేపడుతున్న పలు కార్యక్రమాల్లో వివోఏలకు నిర్దేశించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా సంఘాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. సకాలంలో రుణాలు అందజేయడంతో పాటు చెల్లింపుల విషయం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మేలు జాతి పశువులతో ఆదాయం

ప్రజాశక్తి-నక్కపల్లి: మేలు జాతి రకాల పశువులను పెంచడంతో పాల ఉత్పత్తి పెరగడంతో ఆర్థికంగా స్వావలంబన పొందుతారని డిఎల్డిఏ అడ్మినిస్ట్రేటివ్ అధికారి మోహన్‌రావు అన్నారు. మండలంలోని ఒడ్డిమెట్ట గ్రామంలో ఉమ్మడి విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఏ అడ్మినిస్ట్రేటివ్ అధికారి మోహన్‌రావు, డైరెక్టర్ నల్లల రామకృష్ణ, వైసిపి నాయకులు గొర్ల నరసింహమూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వీర్రాజు, గొడిచెర్ల పశు వైద్యాధికారి దీప్తి పాల్గొన్నారు. ముందుగా మోహన్‌రావు మాట్లా డుతూ, మేలు జాతి రకాల పశువులను పెంచడంతో పాల ఉత్పత్తి పెరగడమే కాకుండా మేలు జాతి సంతాన ఉత్పత్తి కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. డైరెక్టర్ నల్లల రామకృష్ణ మాట్లాడుతూ,పశు పోషణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పైలా సూరిబాబు, కోన అప్పారావు పాల్గొన్నారు.

ఓటర్ల దరఖాస్తులను భద్రపరచాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:ఓటర్ల దరఖాస్తులను భద్రపరుచాలని పాయకరావుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి సూచించారు. శుక్రవారం ఆమె తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జానకమ్మ, సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటర్ల పేరు, ఇంటి పేరు, అడ్రస్ మార్చడం, నకిలీ ఓట్లు చేర్చడం వంటి ఫిర్యాదులు అందినా వాటిని ఆధారాలతో తిప్పుకొట్టేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరిగిన ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, సూపరిండెంట్ చంద్రశేఖర్, జ్యోతి, బిఎల్వోలు పాల్గొన్నారు.

రన్నింగ్ పోటీల్లో సత్తా

ప్రజాశక్తి -యస్.రాయవరం:ఈనెల 12 13 14 తేదీలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 పోటీలలో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 2,3 స్థానాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కే.శ్రీను తెలిపిన వివరాల మేరకు.. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12,13,14 తేదీలలో పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్సీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలు నిర్వహించారని, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తూము వెంకట దుర్గ 1500 మీటర్ల ఈవెంట్లో మూడో స్థానం, 400 రిలే ఈవెంట్స్ లో రెండో స్థానంల్ దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు

దాతల సహాయం అభినందనీయం

-50మంది విద్యార్థులకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-రావికమతం:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మండలంలో మేడివాడ జడ్పీ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. 50 మంది దివ్యాంగ విద్యార్థులకు వడ్డాది గ్రామానికి చెందిన దొండా చంద్రమౌళి, పద్మావతి దంపతులు పది వేల విలువైన రగ్గులను అందజేశారు.దివ్యాంగ విద్యార్థులకు పరుగుల పందెం, మ్యూజికల్ చైర్, వీల్ చైర్ బాల్ గేమ్ వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు వి.రామారావు, తెలుగు ఉపాధ్యాయులు గెంజి నాగేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడు, సరోజిని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మండలంలో దృష్టి, వినికిడి లోపం గల ఐదుగురు దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్లను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వి.రామారావు మాట్లాడుతూ, దివ్యాంగులకు దాతలు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, నాగమణి, శాంతి, శ్యామల, బాలరాజు, రమణాజీ గోవిందరావు, నాగేశ్వరరావు, జగన్నాథనాయుడు పాల్గొన్నారు.

రగ్గులు ఇస్తున్న హెచ్ఎం రామారావు



పి.భీమవరంలో బోర్డును ఆవిష్కరిస్తున్న రాంబాబు

పేదల సంక్షేమానికి పథకాలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: మండలంలో పి భీమవరం గ్రామంలో శుక్రవారం వైసీపీ నాయకులు పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, మండల నాయకులు దాకారపు నాగరాజు, స్థానిక సర్పంచ్ పి.నపోలు రామునాయుడు, కేపీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం : మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలో కొమీర సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. పథకాల బోర్డును కొమీర, కవగుంట సర్పంచులు గొర్లె రవికుమార్, దాసరి సూర్యకుమారి, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యదర్శులు రామయ్య, స్వామి పాల్గొన్నారు.

-గొలుగొండ:సీఎం జగన్ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. శుక్రవారం పాతమల్లంపేట గ్రామంలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాలు తెలిపే డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత పాల్గొన్నారు.

అవినీతిపై అయ్యన్న మాటలు సిగ్గుచేటు

- కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం

ప్రజాశక్తి-నక్కపల్లి:మాజీ మంత్రి చింతకాయల అయ్యాన్న పాత్రుడిని కామెడియన్‌గా టిడిపి ఉపయోగించుకుంటోందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అయ్యన్న గంజాయి, మందు తాగితేనే తప్ప సభల్లో మాట్లాడలేరని, అటువంటి వ్యక్తి జగన్‌ని విమర్శించడం సిగ్గు చేటన్నారు. పాసు పుస్తకాలు పై జగనన్న ఫోటో వేసుకున్నారని విమర్శిస్తున్నారని, చంద్రన్న భీమా ఆరోగ్య శ్రీ రేషన్ కార్డులపై చంద్రబాబు ఫోటో ఎలా వేయించు కున్నారని ప్రశ్నించారు. రంగు రాళ్ళు, గంజాయి స్మగ్లింగ్ చేసి కోట్లకి పడగ ఎత్తిన్న అయ్యన్న కూడా అవినీతిపై మాట్లాడటం సిగ్గు చేటన్నారు.ఒకసారి మహిళ చేతిలో, మరో సారి అతని శిష్యుడైనా గణేష్ చేతిలో ఓడి పోయాడన్నారు. వైస్ ఎంపీపీ నానాజీ, రేబాక పంచాయతీ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తళ్ళ భార్గవ్, సురేష్ వర్మ, మనుబాల తాతారావు తదితరులు పాల్గొన్నారు

భూహక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న దళిత సంపూర్ణ భూహక్కు పట్టాలను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాతవరం మండలంలో 53 మంది దళితులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రామారావు, నాతవరం ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ మైనం గోపి, నర్సీపట్నం మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, సుర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూ హక్కుపై అవగాహన

ప్రజాశక్తి -రావికమతం:సంపూర్ణ గృహ హక్కును ప్రతి ఒక్కరూ పొందాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు అన్నారు. మండలంలో కొగుంట పంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న భుహక్కు భూ రక్ష పథకంపై అవగాహన కల్పించారు.గ్రామంలో బంజరు, పోరంబోకు, గ్రామకంఠం భూములలో గృహాలు నిర్మించుకున్న వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే యంత్రాంగం ఇళ్లను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామసభలో చదివి వినిపించారు.పంచాయతీ కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

ప్రజాశక్తి బుచ్చయ్యపేట: ఎన్నో ఏళ్లగా పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, వేతనాలను పెంచాలని, బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు శనివారం నుండి పెన్ డౌన్ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారి బి కాశీకి నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా శాఖలో పనిచేస్తున్న తమకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయలేదని, తమ సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు శివకుమారి, శ్రీను, పోలీ రాజు,పైడిరాజు,దేముడు నాయుడు, వెంకట్రావు, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట:తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు పెన్ డౌన్ నిర్వహిస్తున్నట్లు మండల సమగ్ర శిక్ష కాంట్రాక్టర్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తెలిపారు. అదే విధంగా 20 నుంచి నిరవధిక సమ్మె చేపడతామన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారి జాన్‌బాబుకు సమ్మె నోటీసును అందజేశారు. మండల ఏపిటిఎఫ్, పిఆర్టియు, యుటిఎఫ్ నాయకులు వీరి సమ్మెకు మద్దతు ఇచ్చారు.

అధికారులతో సమావేశం

ప్రజాశక్తి-చీడికాడ:వికసిత్ భారత సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఎంపీడీవో జయప్రకాశరావు కోరారు. చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వికసిత్ భారత సంకల్పయాత్రపై పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయప్రకాశరావు మాట్లాడుతూ, ఈనెల 16 నుండి 27 తేదీ వరకు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు.మండల పంచాయతీ విస్తరణ అధికారి కామేశ్వరరావు, ఏపిఎం నాగరాజు, మండల ఇంజనీరు సన్యాసి నాయుడు, జెఇ శ్రీకాంత్, వ్యవసాయ అధికారి కృష్ణవేణి, పెదగోగాడ పశువైద్యాధికారి రాఘవమ్మ పాల్గొన్నారు

కొనసాగిన తపాలా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి -నక్కపల్లి:తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తపాల ఉద్యోగులు స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. నక్కపల్లి పోస్టల్ కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు.8 గంటల పని, పెన్షన్, సీనియర్ జి.డి.యస్. ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ 5 లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవులను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు భద్రం, నరిశే దిలీప్, నారాయణరావు, రమేష్, కామేశ్వరి, భాను అను, శ్రావణి, దేవి, భాస్కర్ పాల్గొన్నారు .

క్రిస్టియన్ విభాగం ఉపాధ్యక్షునిగా కొండలరావు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: వైసిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం కమిటీ ఉపాధ్యక్షుడిగా నర్సీపట్నంకు చెందిన మారుతి కొండలరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యేపెట్ల ఉమాశంకర్‌గణేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- ఎస్.రాయవరం:మండలంలోని రేవు పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి చేసినట్టు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు చిట్టి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రణాళిక, పట్టుదలతో చదవాలన్నారు. స్టడీ మెటీరియల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎరిపల్లి ముసిలి, వెంకన్న, పిక్కి గంగరాజు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జిల్లాలో స్వచ్ఛమైన పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఓటర్ల చేర్పులు, మార్పులు తొలగింపులు చేసేందుకు చేపట్టిన చర్యలు సంబంధిత దరఖాస్తులు పంపిణీ, పరిశీలించి తీసుకున్న చర్యలను వివరించారు.స్వచ్ఛమైన ఓటర్ల జాబితా (హెల్దీ ఎలక్టోరల్ రోల్) రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ కఠినమైన నియమ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ఓట్ల తొలగింపునకు ఖచ్చితమైన విచారణ చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు అరవింద్ ఆనంద్, ప్రిన్సిపల్ సెక్రెటరీ లవకుశ్ యాదవ్ పాల్గొన్నారు.

గ్రావెల్ రవాణాపై ఫిర్యాదు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో రాజుపేట గ్రామం నుండి గ్రావెల్ రవాణాపై స్థానికులు తహసిల్దార్ జానికమ్మకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసి విచారణ చేపట్టారు. జరాయితి భూమి సర్వే నెంబర్ 45 నుంచి తరలిస్తున్న మాట వాస్తవమేనని తెలిపారు. అనుమతి లేకుండా రవాణా చేయరాదని ఆదేశించడంతో రవాణాను నిలిపివేసినట్లు ఆమె తెలిపారు. సమగ్ర విచారణ అనంతరం అక్రమమైతే చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆరిలోవ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ -నర్సీపట్నం రోడ్డులోని ఆరిలోవ అటవీ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు పనులను శుక్రవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ డిఈ సత్య ప్రసాద్, జెఈ ప్రసాద్ ఆధ్వర్యంలో పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మండల సచివాలయ కన్వీనర్ శాంతారాం, మండల అధికార ప్రతినిధి రమణ పాల్గొన్నారు.

పట్టువిడవని అంగన్‌వాడీలు

- కేంద్రాల తాళాల పగులగొట్టడాన్ని అడ్డగింత

- ఎక్కడికక్కడ కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా అంగన్‌వాడీలు చేపడుతున్న నిరసనలు శుక్రవారం నాల్గో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం, అధికారులు అంగన్‌వాడీలను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయినప్పటికీ పట్టు వీడని అంగన్‌వాడీలు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఆందోళనలు కొనసాగించారు.

విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వం ఆశ, అంగన్‌వాడీ కార్మికులపై అక్రమ అరెస్టులు, నిర్బంధం ఆపి వారి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు నిరసనను కొనసాగించారు. ఈ శిబిరాన్ని సందర్శించిన జగ్గునాయుడు మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అణుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాడ్యుటీ, సెలవులు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాకు అధికారమివ్వండి ఆశ, అంగన్‌వాడీల పక్షాన నిలుస్తానని చెప్పిన జగన్ మాట తప్పి కార్మిక వ్యతిరేకిగా నిరూపించుకుంటున్నారని విమర్శించారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ.పాల్ సంఘీభావం ప్రకటించారు.

పెందుర్తి : స్థానికంగా అంగన్‌వాడీలు చేపట్టిన నిరసనకు టిడిపి కార్పొరేటర్లు పీలా శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, పివి.నరసింహం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో దేవి, భవాని పాల్గొన్నారు.

పద్మనాభం: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కె.వేణుగోపాలరావుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి అజశర్మ, భీమిలి డివిజన్ నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, నర్సింగరావు, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.లక్ష్మి, ప్రధాన కార్యదర్శి అనురాధ, ప్రాజెక్ట్ కార్యదర్శి కె.పద్మావతి. జిల్లా కమిటీ సభ్యులు కె. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు కృష్ణానగర్ అంగన్వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టేందుకు వచ్చిన సచివాలయ సిబ్బందిని సమాచారం తెలుసుకున్న స్థానికులు, లబ్ధిదారులు అడ్డుకున్నారు. అంగన్వాడీలు మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సమయంలో వారి లేకుండా కేంద్రం తాళాలు పగలగొట్టడం సరికాదని తిరగబడ్డారు. దీంతో సచివాలయ సిబ్బంది వెనుదిరిగారు.

భీమునిపట్నం : న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు కేంద్రాల తాళాలు ఇచ్చేందుకు నిరాకరించడంతో, మూసేసిన అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టి బలవంతంగా తెరిపిస్తున్నారు. జివిఎంసి ఒకటో వార్డు సంత పేట అంగన్వాడీ కేంద్రం తలుపులకు వేసిన తాళాన్ని వైసిపి నాయకుల సమక్షంలో వార్డు సచివాలయ మహిళా పోలీస్, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, వార్డు వాలంటీర్ ఆధ్వర్యాన శుక్రవారం సుత్తి తో బద్దలు కొట్టి తెరిచారు. .భీమిలి మండలంలో చిప్పాడ,1,2 , సిటీ నగర్, ఆశిపాలెం, కొసనవానిపాలెం, పెద నాగమయ్యపాలెం, చిన నాగమయ్యపాలెంఅంగన్వాడీ కేంద్రాల తాళాలను బద్దలుగొట్టి తెరిచారు. ఆశిపాలెంలో రంపంతో తాళం కోసి అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచారు.

ఒకటో జోన్‌లో 97 అంగన్వాడీ కేంద్రాలకు గాను 52 కేంద్రాలను తెరిచినట్లు జెడ్‌సి రాము తెలిపారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను సామరస్యంగా పరిష్కరించాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమని సిఐటియు భీమిలి జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు ఖండించారు. తాళ

కోటవురట్ల:అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెను నీరు గార్చేంచేందుకు మండలంలో అధికారులు పలు ప్రయత్నాలు చేశారు. పలు కేంద్రాల వద్ద అంగన్వాడీ సూపర్వైజర్లు హైమ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యదర్శి కేంద్రాలను తెరిచేందుకు విఫల యత్నం చేశారు. కార్యకర్తలు నిలువరించడంతో సిబ్బంది వెనుతిరి గారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, కార్యదర్శి మోనిక పాల్గొన్నారు.

పాయకరావుపేట:సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పాయకరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మండల పరిషత్ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు మాట్లాడారు. సిపిఎం నాయకులు బత్తిన నాగేశ్వరరావు, జనసేన నాయకులు అంగులూరి శివలక్ష్మి కుమారి, నారపరెడ్డి పద్మ, ఎం సీతామాలక్ష్మి, టిడిపి నేత పెద్దిరెడ్డి చిట్టిబాబు, శీను, అంగన్వాడి యూనియన్ నాయకులు విజయలక్ష్మి, సుబ్బలక్ష్మి, చిన్నాల రత్నం, పద్మకుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

మాడుగుల:అంగన్వాడీల సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. మాడుగుల బస్ కాంప్లెక్స్ వద్ద దీక్షా శిబిరంలో చీడికాడ మాడుగుల ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు మేడపురెడ్డి జానకి, బేతా భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. సిఐటియు నాయకులు ఇరట నరసింహమూర్తి, రొంగలి దేవుడు నాయుడు పాల్గొన్నారు.

కొత్తకోట:తమ న్యాయపరమైన సమస్యల సాధన కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే బెదిరింపులకు దిగడం ఎంతవరకు సమంజసమని చోడవరం నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు ప్రశ్నించారు. కొత్తకోట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం -1వ సెంటర్లో తాళాలు పగలగొట్టేందుకు వచ్చిన కార్యదర్శి కృష్ణమోహన్, ఐసిడియస్ సూపర్‌వైజర్ విజయ, వి ఆర్ఓ లక్ష్మి, సచివాలయం సిబ్బందిని తెలుగు మహిళాధ్యక్షురాలు కోటనీలవేణి, పలు వురు టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. స్థానిక టిడిపి నాయకులు కోట సత్యనారాయణ, ఉగ్గిన శ్రీను, వెల్లంకి ఈశ్వరరావు, మిద్ది కనకరాజు పాల్గొన్నారు.

మాకవరపాలెం:డిప్యూటీ తహశీల్దార్ శంకర్‌రావుకు అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ మండల అధ్యక్షుడు ధనమ్మ మాట్లాడుతూ, పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

నర్సీపట్నం టౌన్:జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధంతో అణచి వేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు హెచ్చరించారు. ఐ.సి.డి.ఎస్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. నర్సీపట్నం టాక్స్ పేయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు త్రిమూర్తులు రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడిల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అంగన్వాడి నాయకులు సామ్రాజ్యం, ధనలక్ష్మి, తదితరులు మాట్లాడారు. సీఐటీయూ కన్వీనర్ తోలేటి ఈశ్వరరావు,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు యల్ గౌరి, సీఐటీయూ ప్రాజెక్టుకమిటి వి.సామ్రాజ్యం,మహలక్ష్మీ,పి.వరలక్ష్మి, క్రిష్ణవేణి, రమణమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రావికమతం:మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో అంగన్‌వాడీల సమ్మెకు చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పివీఎస్ ఎన్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు మై చర్ల నాయుడు పలువురు కార్యకర్తలు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. నోటికి నల్ల బ్యాడ్జి ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పివీఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ, అంగనవాడీల సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో . ప్రాజెక్టు కార్యదర్శి సత్యవేణి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మైచర్ల నాయుడు, ప్రాజెక్టు అధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

గొలుగొండ:గొలుగొండలో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టి అనంతరం తహశీల్దార్, ఎంపిడిఒలకు వినతిపత్రాలు అందజేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, అంగనవాడి ప్రాజెక్టు నాయకులు సిహెచ్ బ్రమరాంబ, ఎం.మంగతాయారు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలోని పాతకృష్ణదేవిపేటలో అంగన్వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు ఐసిడిఎస్ సిబ్బంది, వలంటీర్లు ప్రయత్నించారు. దీంతో జనసేన నాయకులు వారిని అడ్డుకున్నారు.

సబ్బవరం : సబ్బవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యాన అంగన్వాడీల నిరవధిక దీక్షలు కొనసాగాయి. అంగన్వాడీలు నల్ల దుస్తులు ధరించి నిరసనలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగశేషు మాట్లాడారు. అనంతరం ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు వివి రమణమ్మ, ఎం రమణి, బి, రమణమ్మ, సిహెచ్ దేవి, జి అమ్మాజీ, ఉప్పాడ సత్యవతి, ఎం. గౌరేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో అధికారులను అడ్డుకుంటున్న స్థానికులు

కశింకోట : కశింకోటలో అంగన్వాడీలు నల్లదుస్తులు, నల్లబ్యాడ్జీలతో నాలుగో రోజు ధర్నాలో నిరసన తెలిపారు. పలువురు అంగన్వాడీలు చిన్నపిల్లలతో నిరసనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాకరపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకురాలు. డి డి వరలక్ష్మి, యూనియన్ నాయకులు టి తనుజ, కృష్ణవేణి, పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్ : అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోగా బలవంతంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించడాన్ని నిరసిస్తూ యలమంచిలి తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల చీరలు ధరించి శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, యూనియన్ సభ్యులు జయ నారాయణమ్మ, శశికళ పాల్గొన్నారు.

పరవాడ : అంగన్వాడీల నాలుగో రోజు సమ్మె సందర్భంగా శుక్రవారం పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల చీరలు ధరించి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, అంగన్వాడి యూనియన్ నాయకులు దేవి, రమణి పాల్గొన్నారు. అనంతరం వాళ్ళ డిమాండ్లతో కూడిన మెమోరెండాన్ని డిప్యూటీ తాసిల్దార్ శాంతి భూషణ్ రావుకు అందజేశారు.

మునగపాక రూరల్ : మునగపాకలో చేపట్టిన అంగన్వాడీల ఆందోళన శుక్రవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. శిబిరాన్ని టిడిపి నాయకులు ఆడారి కిషోర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పెంటకోట జగన్నాథం నాయుడు, ఎంపీపీ నాయుడు, భాస్కర్, శేషు, భరత్ సందర్శించి అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలియచేశారు.

కె.కోటపాడు : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌కు ఎదురుగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల 4వరోజు నిరవధిక సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ శిబిరాన్ని జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గం సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ, కార్యకర్తలు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి నాగశేషు, గండి నాయనబాబు, జి.కుమారి, యర్రా దేముడు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ :మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల తాళం కప్పలను ప్రభుత్వ అధికారులు, మహిళా కానిస్టేబుల్ విడగొట్టడాన్ని నిరసిస్తూ అంగన్వాడీలు శ ర్యాలీ నిర్వహించి, ఆందోళన చేపట్టారు. ఎండిఓ మన్మథరావు, ఏఎస్ఐ దొర, తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

బుచ్చయ్యపేట : అంగన్వాడీల ఆందోళన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను తెరిపించడానికి బలవంతంగా చేసిన ప్రయత్నాన్ని పిల్లల తల్లిదండ్రులు, టిడిపి నాయకులు అడ్డుకున్నారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో 8 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, శుక్రవారం ఉదయం పంచాయతీ ఈఒ లవరాజు, పలువురు సచివాలయ సిబ్బంది వాటిని తెరిపించే ప్రయత్నం చేశారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సిబ్బందిని అడ్డుకున్నారు. ఐదో నెంబర్ అంగన్వాడీ కేంద్రం వద్దకు కొత్తకోట, బుచ్చయ్యపేట సిఐ, సిఐలు సయ్యద్ ఎలియాస్ మహమ్మద్, కుమారస్వామి ఆధ్వర్యాన సచివాలయ సిబ్బంది అధికారులు చేరుకున్నారు. పిల్లల తల్లిదండ్రులతో వాగ్వాదానికి దిగారు. అంగన్వాడీ కేంద్రం తాళాలను బలవంతంగా బద్దలు కొట్టి, కేంద్రాన్ని గ్రామైక్య సంఘాల మహిళలకు అప్పగించారు.

వడ్డాది : పోలీసుల బెదిరింపులతో అంగన్వాడి కేంద్రాలు తాళాలు పగలగొట్టడం సరి కాదని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిన పాత్రుని సాంబశివరావు ఖండించారు.

వడ్డాదిలో అధికారులను అడ్డుకుంటున్న స్థానికులు